GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
T MEDIA
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్

Spot Speed NEWS
T MEDIA
న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
రి.నెం. 100/2020
APGVB రోడ్, మామిళ్ళగూడెం, ఖమ్మం. సెల్ : 8919710365
మా సేవలు : ఉపన్యాసాలకు పాయింట్లు,
ప్రెస్ నోట్స్, ప్రత్యేక సంచికలు, యాడ్ డిజైన్స్, పేజ్ మేకింగ్
Please Subscribe : tmedia.net.in

సంపుటి : 7 | సంచిక : 13 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం : సెప్టెంబర్-13-2024 | పేజీలు : 3




## అలుపెరగని పోరాట యోధుడు
# లాల్ సలామ్ ఏచూరి

- కమ్యూనిస్టు ఉద్యమంలో చెరగని ముద్ర
- స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా ముఖ్యమైన నివేదికలు
- సీతారాం ఏచూరి కన్నుమూత



**టి మీడియా, సెప్టెంబర్ 12,ఢిల్లీ :** ప్రముఖ రాజకీయవేత్త, భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి(72) కన్నుమూశారు. శ్వాసకోస, ఇతర ఆరోగ్య సమస్యలతో ఢిల్లీలోని ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) లో ఆయన చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం 3.30 గంటల సమయంలో తుది శ్వాస విడిచారు. ఊపిరితిత్తులకు సంబంధించిన ఇన్ఫెక్షన్‌తో ఏచూరి ఆగస్టు 19న ఎయిమ్స్‌లో చేరారు. ఏచూరి సర్వేశ్వర సోమయాజులు, కల్పకం దంపతులకు 1952 ఆగస్టు 12న చెన్నై లో జన్మించిన సీతారాం ఏచూరి 1974లో ఎస్ఎఫ్ఐ చేరారు. 1975లో సిపిఎం ప్రాథమిక సభ్యుత్వంను తీసుకున్నారు. 1985లో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నికైయ్యారు.ఆయన కమ్యూనిస్టు ఉద్యమంలో చెరగని ముద్ర వేసుకున్నారు. విద్యార్థి ఉద్యమం నుంచి నాయకత్వ స్థానంలోకి వచ్చిన ఆయన అంచెలంచెలుగా ఎదిగి జాతీయస్థాయి నాయకుడిగా ఎదిగారు. 2005 నుంచి 2017 వరకు రాజ్యసభ ఎంపీగా పనిచేశారు. 1985లో పన్నెండవ పార్టీ కాంగ్రెస్ కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. పి సుందరయ్య, ఇఎంఎస్, బిటిఆర్, హరికిషన్ సింగ్ సూర్జిత్, బసవ పున్నయ్య ,జ్యోతిబసు వంటి సీనియర్ నాయకులతో కలిసి పనిచేశారు. 1992లో జరిగిన 14వ పార్టీ కాంగ్రెస్ సెషన్‌తో పొలిట్‌బ్యూరోకు చేరుకున్నారు.మతతత్వం , నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా ఏచూరి క్రమం తప్పకుండా పార్లమెంటులో జోక్యం చేసుకున్నారు. రవాణా, పర్యాటక, సాంస్కృతిక శాఖల స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా ముఖ్యమైన నివేదికల తయారీకి ఆయన నాయకత్వం వహించారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం, 2004లో మొదటి యూపీఏ ప్రభుత్వం ఏర్పాటులో ఏచూరి కీలకపాత్ర పోషించారు.సీతారాం విద్యాభ్యాసం హైదరాబాద్ లో సాగింది. ఆ తర్వాత ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో ఆర్థికశాస్త్రంలో బీఏ, జవహర్ లాల్ వర్సిటీలో ఎంఏ పూర్తి చేశారు. ఆర్థిక శాస్త్రంలో పరిశోధనలు ప్రారంభించిన ఆయన ఎమర్జెన్సీ సమయంలో జైలుకెళ్లడంతో వాటిని కొనసాగించలేకపోయారు.భారతీయ రాజకీయ, సామాజిక పరిస్థితులను ప్రజా ఉద్యమాలకు తాత్విక స్పష్టతతో తీర్చిదిద్దే రాజకీయ, సంస్థాగత బాధ్యతను నిర్వర్తించిన నాయకుడు ఏచూరి. ఆయన భార్య ప్రముఖ పాత్రికేయురాలు, రచయిత్రి సీమా చిస్తీ. బ్రిటన్‌లో యూనివర్సిటీ టీచర్‌గా పనిచేస్తున్న అఖిలా ఏచూరి, జర్నలిస్టు ఆశిష్ ఏచూరిల పిల్లలు.ఇంగ్లీషు, హిందీ, తెలుగు, తమిళం మరియు బెంగాలీ భాషల్లో ప్రావీణ్యం ఉన్న ఏచూరి లెఫ్ట్ హ్యాండ్ డ్రైవ్, వాట్ ఈజ్ హిందూ రాష్ట్ర, సోషలిజం ఇన్ ట్వంటీ-ఫస్ట్ సెంచరీ, కమ్యూనలిజం వర్సెస్ సెక్యులరిజం మరియు ఘృనా కీ రాజనీతి (హిందీ) వంటి పుస్తకాలను రచించారు.ఏచూరి

### జీవిత ప్రస్థానం

భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కమ్యూనిస్టు ఉద్యమంలో చెరగని ముద్ర వేసుకున్నారు. విద్యార్థి ఉద్యమం నుంచి నాయకత్వ స్థానంలోకి వచ్చిన ఆయన అంచెలంచెలుగా ఎదిగి జాతీయస్థాయి నాయకుడిగా ఎదిగారు. 1974లో ఎస్ఎఫ్ఐ చేరారు. 1975లో సిపిఎం ప్రాథమిక సభ్యుత్వంను తీసుకున్నారు. 2005 నుంచి 2017 వరకు రాజ్యసభ ఎంపీగా పనిచేశారు. 1985లో పన్నెండవ పార్టీ కాంగ్రెస్ కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. పి సుందరయ్య, ఇఎంఎస్, బిటిఆర్, హరికిషన్ సింగ్ సూర్జిత్, బసవ పున్నయ్య ,జ్యోతిబసు వంటి సీనియర్ నాయకులతో కలిసి పనిచేశారు. 1992లో జరిగిన 14వ పార్టీ కాంగ్రెస్ సెషన్‌తో పొలిట్‌బ్యూరోకు చేరుకున్నారు.మతతత్వం మరియు నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా ఏచూరి క్రమం తప్పకుండా పార్లమెంటులో జోక్యం చేసుకున్నారు. రవాణా, పర్యాటక, సాంస్కృతిక శాఖల స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా ముఖ్యమైన నివేదికల తయారీకి ఆయన నాయకత్వం వహించారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం, 2004లో మొదటి యూపీఏ ప్రభుత్వం ఏర్పాటులో ఏచూరి కీలకపాత్ర పోషించారు.సీతారాం విద్యాభ్యాసం హైదరాబాద్ లో సాగింది. ఆ తర్వాత ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో ఆర్థికశాస్త్రంలో బీఏ, జవహర్ లాల్ వర్సిటీలో ఎంఏ పూర్తి చేశారు. ఆర్థిక శాస్త్రంలో పరిశోధనలు ప్రారంభించిన ఆయన ఎమర్జెన్సీ సమయంలో జైలుకెళ్లడంతో వాటిని కొనసాగించలేకపోయారు.భారతీయ రాజకీయ, సామాజిక పరిస్థితులను ప్రజా ఉద్యమాలకు తాత్విక స్పష్టతతో తీర్చిదిద్దే రాజకీయ, సంస్థాగత బాధ్యతను నిర్వర్తించిన నాయకుడు ఏచూరి. ఆయన భార్య ప్రముఖ పాత్రికేయురాలు, రచయిత్రి సీమా చిస్తీ. బ్రిటన్‌లో యూనివర్సిటీ టీచర్‌గా పనిచేస్తున్న అఖిలా ఏచూరి, జర్నలిస్టు ఆశిష్ ఏచూరిల పిల్లలు. పెద్ద కుమారుడు ఆశిష్ ఏచూరి (35) కోవిడ్-19 సమస్యలతో 2021లో మృతి చెందారు.

# ఇదేం ఇందిరమ్మ రాజ్యం..

## - కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడిని ఖండించిన హరీష్ రావు.



**టి మీడియా, సెప్టెంబర్ 12,హైదరాబాద్:** తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా హీటెక్కాయి.శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మధ్య సవాళ్ల పర్వంతో హైటెన్షన్ పొలిటికల్ ఫైట్ నడుస్తోంది. అరికెపూడి గాంధీతోపాటు ఆయన అనుచరులు కౌశిక్‌రెడ్డి ఇంటికి భారీగా చేరుకోవడంతో రణరంగంగా మారింది. కౌశిక్‌రెడ్డి ఇంటిలోకి దూసుకెళ్లడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కౌశిక్‌రెడ్డి, అరికెపూడి గాంధీ అనుచరులు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఒక్కసారిగా కౌశిక్‌రెడ్డి ఇంటిలోకి దూసుకెళ్లిన అరికెపూడి గాంధీ అనుచరులు.. టమాటాలు, కోడిగుడ్లతో దాడికి చేశారు. కౌశిక్‌రెడ్డి ఇంటి దగ్గర రెండు వర్గాల అనుచరుల మధ్య తోపులాట, ఘర్షణ జరిగింది. అరికెపూడి గాంధీ అనుచరులు కౌశిక్‌రెడ్డి ఇంటిపై రాళ్లు విసరడంతో ఆయన ఇంటి అద్దాలు ధ్వంసమయ్యాయి. కూకట్‌పల్లి నుంచి కొండాపూర్‌లోని కౌశిక్‌రెడ్డి ఇంటికి చేరుకున్న గాంధీని పోలీసులు అడ్డుకున్నారు. అయితే.. ఆయన అనుచరులు మాత్రం ఇంట్లోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించడడంతో సెక్యూరిటీ గేట్ విరిపోయింది. కౌశిక్‌రెడ్డి ఇంట్లోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంతో ఆయన ఇంటి ముందు బైఠాయించారు అరికెపూడి గాంధీ. దమ్ముంటే ఇంటి నుంచి కౌశిక్‌రెడ్డి బయటికి రావాలని సవాల్ విసిరారు.


నా ఇంటికి రాలేకపోయావ్.. నేనే నీ ఇంటికొచ్చానన్నారు అరికెపూడి గాంధీ. బయటకు రాకుండా ఇంట్లో దాక్కున్నాడని.. కౌశిక్‌రెడ్డికి దమ్మూధైర్యం లేదని.. ఆయనో పిరికివాడని విమర్శించారు అరికెపూడి గాంధీ. అటు.. హైటెన్షన్ పొలిటికల్ ఫైట్‌తో అప్రమత్తమైన పోలీసులు.. గాంధీని, ఆయన అనుచరులను పోలీసులు అరెస్ట్ చేశారు. అరికెపూడి గాంధీ, ఆయన అనుచరుల తీరుపై తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు కౌశిక్‌రెడ్డి. తన ఇంటికి గాంధీని ఆహ్వానిస్తే.. ఆయుధాలతో ఇంటిపైకి దూసుకొచ్చారని మండిపడ్డారు. అరికెపూడి గాంధీ తన హత్యకు కుట్ర చేస్తున్నారని కౌశిక్‌రెడ్డి ఆరోపించారు. అరికెపూడి గాంధీకి తానేంటో రేపు చూపిస్తానంటూ కౌశిక్‌రెడ్డి పేర్కొన్నారు.

### హరీష్ రావు ఫైర్..

కాగా, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై జరిగిన దాడిని మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. ఇదేం ప్రజాస్వామ్యం, ఇదేం ప్రజాపాలన, ఇదేం ఇందిరమ్మ రాజ్యం.. అంటూ ఫైర్ అయ్యారు. తమ పార్టీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ లోకి చేర్చుకోవడంతో పాటు, వారినే ఉసిగొల్పి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలపై దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య అంటూ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ విద్రోహ, వికృత, అప్రజాస్వామిక వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోద్భలంతో జరిగిన దాడి ఇది. రేవంత్ రెడ్డి వెంటనే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలన్నారు. రాళు ,, గుడ్లు, టమాటాలతో మా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మీద ఎమ్మెల్యే అరికపూడి గాంధీ మంది మార్బలంతో వెళ్లి దాడి చేయడం హేయమైన చర్య అని.. పక్కా ప్రణాళికతోనే ఈ దాడి జరిగిందని పేర్కొన్నారు. ఇంటి మీదకు వస్తామని ప్రెస్ మీట్ లో ప్రకటించి, అనుచరులతో దాడి చేసినప్పటికీ నిలువరించడంలో ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ తీవ్రంగా విఫలమైందంటూ హరీశ్ రావు ఫైర్ అయ్యారు

## ఏచూరి భౌతికకాయం..
# ఎయిమ్స్‌కు దానం

**టీ మీడియా, సెప్టెంబర్ 12,ఢిల్లీ:** సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ఈరోజు కన్నుమూశారు. గత కొంత కాలంగా తీవ్ర శ్వాసకోశ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న ఆయన.. ఈరోజు మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. కాగా, సీతారాం ఏచూరి భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులు ఎయిమ్స్ ఆసుపత్రికి దానం చేశారు. ఈ విషయాన్ని ఢిల్లీ ఎయిమ్స్ ఓ ప్రకటన ద్వారా వెల్లడించింది.



ALL INDIA INSTITUTE OF MEDICAL SCIENCES
(MEDIA CELL)
Ansari Nagar, New Delhi-29

Date : 12.09.2024

PRESS RELEASE

Sh. Sitaram Yechury, aged 72, was admitted to AIIMS on 19th August 2024 with pneumonia and passed away on 12th September 2024 at 3:05 PM. The family has donated his body to AIIMS, New Delhi for teaching and research purposes.

Rima Dada
Dr. Rima Dada
Professor In-Charge
Media Cell


# బీజేపీలో ఐక్యతా రాగం..

## -ఏకమైన ఎంపీ, ఎమ్మెల్యేలు



**టి మీడియా, సెప్టెంబర్ 12,హైదరాబాద్:**తెలంగాణ భారతీయ జనతా పార్టీలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పార్టీలో అంతర్గత కుమ్ములాటలు అంటూ జోరుగా ప్రచారం జరుగుతున్న బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఐక్యతను చాటేలా కీలక మీటింగ్ నిర్వహించారు. బీజేఎల్పీ విస్తృత సమావేశానికి ఎంపీలు సైతం హాజరై రాష్ట్ర సమస్యలపై బీజేపీ పోరాటం సాగుతుందనే సంకేతాలు ఇచ్చాతెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలైన రుణమాఫీ అమలు, రైతు సమస్యలపై ఒక్కరోజు దీక్ష చేపట్టాలని బీజేపీ శాసనసభాపక్షం నిర్ణయించింది. ప్రస్తుత పరిణామాలపై అసెంబ్లీ ఆవరణలోని బీజేఎల్పీ చాంబర్‌లో పార్టీ శాసనసభాపక్ష విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యేలతో పాటు ఎంపీలు, ఎమ్మెల్సీ హాజరు కావడం విశేషం. హాజరైన వారిలో ఎల్పీ నేత మహేశ్వరరెడ్డి, ఎంపీలు లక్ష్మణ్, ఈటల రాజేందర్, డీకే అరుణ, ధర్మపురి అరవింద్, కొండా విశ్వేశ్వర రెడ్డి, గోడం నగేశ్, ఎమ్మెల్యేలు రాకేశ్ రెడ్డి, హరీశ్ బాబు, పాయల్ శంకర్, ధన్ పాల్, రామారావు పాటిల్, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి ఉన్నారు.రాష్ట్ర సర్కారు సెప్టెంబర్ 17న ప్రజా పాలన దినోత్సవం పేరిట నిర్వహించడాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తోంది. దీనిపై చర్చించిన బీజేపీ నేతలు విమోచన దినోత్సవంగానే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రికి లేఖ రాయాలని నిర్ణయించారు. రాష్ట్రంలో హైడ్రా పేరుతో హడావుడి చేస్తున్నారని, 2003 లోనే అక్రమ నిర్మాణాలపై గుజరాత్ లో సీఎం గా మోడీ పక్షపాతం లేకుండా అందరివీ కూల్చివేశారని ఎంపీ అరవింద్ గుర్తు చేశారు. హైడ్రా మాత్రం ఒక వర్గాన్ని టార్గెట్ చేసినట్లు ఉందని.. తమకు సెక్యులర్ హైడ్రా కావాలని అరవింద్ డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ పేరిట రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేసిందని.. అందరికి రుణమాఫీ చేయాలని సెప్టెంబర్ 20న ధర్నా చౌక్ లో దీక్ష చేయనున్నట్లు బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి తెలిపారు. వరద బాధితులు ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని,.. ప్రజా సమస్యలపై బీజేపీ పోరాటం చేస్తుందని సర్కారును హెచ్చరించారు.కమలం పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు అత్యవసర సమావేశం నిర్వహించడంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. పార్టీలో అంతర్గత కుమ్ములాటలు ఎక్కువయ్యాయని.. లోక్ సభ ఎన్నికల తర్వాత పార్టీ గ్రాఫ్ పడిపోతుందన్న ప్రచారం వేళ ప్రజాప్రతినిధుల సమావేశం సఖ్యతను చాటుతోంది. తొలుత ఎల్పీ మీటింగ్ పెట్టాలని అనుకున్నప్పటికీ ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో ఎంపీలను సైతం ఆహ్వానించి ఎల్పీనేత మహేశ్వర్ రెడ్డి పార్టీ అంతా కలిసి కట్టుగా ఉందనే సంకేతాలు ఇచ్చారు. దీంతో ఇదే తరహాలో నేతలంతా కలిసి ప్రభుత్వ వైఫల్యాలను గ్రౌండ్ లెవల్ లోనూ నిలదీస్తే స్థానిక ఎన్నికల్లో మంచి ఫలితాలు ఉంటాయని కేడర్ భావిస్తోంది.

## ఎమ్మెల్యే
# హరీశ్ రావు అరెస్ట్



టి మీడియా, సెప్టెంబర్ 12,హైదరాబాద్: బీఆర్ఎస్ సీనియర్ లీడర్, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావును అరెస్ట్ చేశారు. ఆయనతో పాటు మరికొంతమంది బీఆర్ఎస్ నేతలను కూడా అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారందరినీ శంషాబాద్ పీఎస్‌కు తరలించారు. సైబరాబాద్ సీపీ ఆఫీసు వద్ద టెన్షన్ కాగా తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీల ఎపిసోడ్ రాజకీయంగా ఘర్షణలకు దారి తీసింది. తీవ్ర ఉద్రిక్తతల మధ్య అరికెపూడి గాంధీని పోలీసులు అరెస్ట్ చేశారు.

మిగతా 3లో..

# బీజేపీలో ఐక్యతా రాగం..

- ఏకమైన ఎంపీ, ఎమ్మెల్యేలు

**టి మీడియా, సెప్టెంబర్ 12,హైదరాబాద్:**



తెలంగాణ భారతీయ జనతా పార్టీలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పార్టీలో అంతర్గత కుమ్ములాటలు అంటూ జోరుగా ప్రచారం జరుగుతున్న బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఐక్యతను చాటేలా కీలక మీటింగ్ నిర్వహించారు. బీజేఎల్పీ విస్తృత సమావేశానికి ఎంపీలు సైతం హాజరై రాష్ట్ర సమస్యలపై బీజేపీ పోరాటం సాగుతుందనే సంకేతాలు ఇచ్చాతెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలైన రుణమాఫీ అమలు, రైతు సమస్యలపై ఒక్కరోజు దీక్ష చేపట్టాలని బీజేపీ శాసనసభాపక్షం నిర్ణయించింది. ప్రస్తుత పరిణామాలపై అసెంబ్లీ ఆవరణలోని బీజేఎల్పీ చాంబర్‌లో పార్టీ శాసనసభాపక్ష విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యేలతో పాటు ఎంపీలు, ఎమ్మెల్సీ హాజరు కావడం విశేషం. హాజరైన వారిలో ఎల్పీ నేత మహేశ్వరరెడ్డి, ఎంపీలు లక్ష్మణ్, ఈటల రాజేందర్, డీకే అరుణ, ధర్మపురి అరవింద్, కొండా విశ్వేశ్వర రెడ్డి, గోడం నగేశ్, ఎమ్మెల్యేలు రాకేశ్ రెడ్డి, హరీశ్ బాబు, పాయల్ శంకర్, ధన్ పాల్, రామారావు పాటిల్, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి ఉన్నారు.రాష్ట్ర సర్కారు సెప్టెంబర్ 17న ప్రజా పాలన దినోత్సవం పేరిట నిర్వహించడాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తోంది. దీనిపై చర్చించిన బీజేపీ నేతలు విమోచన దినోత్సవంగానే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రికి లేఖ రాయాలని నిర్ణయించారు. రాష్ట్రంలో హైడ్రా పేరుతో హడావుడి చేస్తున్నారని, 2003 లోనే అక్రమ నిర్మాణాలపై గుజరాత్ లో సీఎం గా మోడీ పక్షపాతం లేకుండా అందరివీ కూల్చివేశారని ఎంపీ అరవింద్ గుర్తు చేశారు. హైడ్రా మాత్రం ఒక వర్గాన్ని టార్గెట్ చేసినట్లు ఉందని.. తమకు సెక్యులర్ హైడ్రా కావాలని అరవింద్ డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ పేరిట రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేసిందని.. అందరికి రుణమాఫీ చేయాలని సెప్టెంబర్ 20న ధర్నా చౌక్ లో దీక్ష చేయనున్నట్లు బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి తెలిపారు. వరద బాధితులు ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని,.. ప్రజా సమస్యలపై బీజేపీ పోరాటం చేస్తుందని సర్కారును హెచ్చరించారు.కమలం పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు అత్యవసర సమావేశం నిర్వహించడంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. పార్టీలో అంతర్గత కుమ్ములాటలు ఎక్కువయ్యాయని.. లోక్ సభ ఎన్నికల తర్వాత పార్టీ గ్రాఫ్ పడిపోతుందన్న ప్రచారం వేళ ప్రజాప్రతినిధుల సమావేశం సఖ్యతను చాటుతోంది. తొలుత ఎల్పీ మీటింగ్ పెట్టాలని అనుకున్నప్పటికీ ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో ఎంపీలను సైతం ఆహ్వానించి ఎల్పీనేత మహేశ్వర రెడ్డి పార్టీ అంతా కలిసి కట్టుగా ఉందనే సంకేతాలు ఇచ్చారు. దీంతో ఇదే తరహాలో నేతలంతా కలిసి ప్రభుత్వ వైఫల్యాలను గ్రౌండ్ లెవల్ లోనూ నిలదీస్తే స్థానిక ఎన్నికల్లో మంచి ఫలితాలు ఉంటాయని కేడర్ భావిస్తోంది.

## మనోధైర్యం కోల్పోవద్దు.. అండగా ఉంటాం

- కేంద్ర హెూంశాఖ జాయింట్ సెక్రటరీ

**టి మీడియా, సెప్టెంబర్ 12 , అమరావతి :**



భారీ వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రైతులు, ప్రజలు మనోధైర్యం కోల్పోవద్దని.. అండగా ఉంటామని, జరిగిన నష్టంపై కేంద్రానికి సమగ్ర నివేదిక సమర్పిస్తామని కేంద్ర హెూంశాఖ జాయింట్ సెక్రటరీ అనిల్ సుబ్రహ్మణ్యం నేతృత్వంలో కేంద్ర బృందం పేర్కొంది.అనిల్ సుబ్రహ్మణ్యం నేతృత్వంలో కేంద్ర బృంద సభ్యులు రోడ్డు రవాణా, హైవేల మంత్రిత్వ శాఖ చీఫ్ ఇంజనీర్ రాకేష్ కుమార్, ఇస్రో %-% నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్‌ఆర్ఎస్‌సీ) సైంటిస్ట్ డా.ఎస్వీఎస్పీ శర్మ గురువారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారుల నుంచి నష్టాల వివరాలు తెలుసుకున్న అనంతరం ప్రకాశం బ్యారేజీని సందర్శించారు. బ్యారేజీ గేట్లను బోట్లు ఢీకొన్న ప్రాంతాన్ని పరిశీలించి.. జరిగిన నష్టాన్ని తెలుసుకున్నారు. బ్యారేజీకి ఎలాంటి ఇబ్బందీ లేకుండా బోట్ల తొలగింపునకు జరుగుతున్న పనులను పరిశీలించారు.బ్యారేజీకి ఇటీవల కాలంలో వచ్చిన వరద పరిస్థితులను ఈఎన్సీ ఎం.వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ డా.జి.సృజన కేంద్ర బృందానికి వివరించారు. బుడమేరు డైవర్షన్ ఛానల్ (బీడీసీ)ను పరిశీలించి, గండ్లు పడిన ప్రదేశాన్ని పరిశీలించారు. యుద్ధప్రాతిపదికన గండ్లను పూడ్చిన తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావులతో కేంద్ర బృంద సభ్యులు చర్చించారు. గట్ల బలోపేతానికి చేస్తున్న పనులను పరిశీలించారు.అనంతరం ఇబ్రహీంపట్నం మండలం, ఈలప్రోలులో వరి పంటకు జరిగిన నష్టాన్ని పరిశీలించారు. ఈ గ్రామ పరిధిలో 643 ఎకరాల వరిపంటపై వరదలు ప్రభావం చూపినట్లు వ్యవసాయ శాఖ అధికారులు వివరించారు. జక్కంపూడిలో పర్యటించి వరద ప్రభావిత ప్రజలతో కేంద్ర బృంద సభ్యులు మాట్లాడారు. ఊహించని విపత్తు వల్ల సర్వం కోల్పోయామని.. ప్రభుత్వం సహాయసహకారాలు అందించి ఆదుకుంటోందని, వరదలు తమ జీవితాలకు చాలా నష్టం కలిగించిందని పేర్కొన్నారు. కేంద్ర బృందం వెంట డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, విజయవాడ ఆర్డీవో బీహెచ్ భవానీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల పేషీల్లో 'సోషల్ మీడియా' పోస్టులకు నోటిఫికేషన్

**టి మీడియా, సెప్టెంబర్ 12,అమరావతి:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరో ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్ర మంత్రుల పేషీల్లో కొత్తగా ఏర్పాటు చేస్తున్న 'సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్', 'సోషల్ మీడియా అసిస్టెంట్' పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ డిజిటల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీడీసీ) ఈ నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 24 మంది సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్‌లను, 24 మంది సోషల్ మీడియా అసిస్టెంట్‌లను ఈ నోటిఫికేషన్ కింద నియమించనుంది. ఈ పోస్టులను అవుట్‌సోర్సింగ్/తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేస్తారు. సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్‌కి పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు విద్యార్హతలు ఏమేం ఉండాలంటే.. బీఈ, బీటెక్‌తోపాటు సోషల్ మీడియాపై అవగాహన ఉండాలని నిర్ణయించారు. వీరికి నెలకు రూ.50 వేల చొప్పున వేతనంగా చెల్లిస్తారు. సోషల్ మీడియా అసిస్టెంట్ పోస్టులకి విద్యార్హత.. ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత సాధిస్తే సరిపోతుంది. వీరికి నెలకు రూ.30 వేల చొప్పున జీతం చెల్లిస్తారు. ఆసక్తి కలిగిన వారు లేటెస్ట్ రెజ్యూమేను %ఱఅటశీ.ఖజూ౦ఎశ్రీఏస్త్రమిఱఅశ్రీ.ఞశీఎ% ఐడీకి ఈమెయిల్ చేయాలి. సెప్టెంబర్ 23, 2024వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఇతర వివరాలకు https://www.apdc.ap.gov.in/ , http://ipr.ap.gov.in వెబ్‌సైట్‌లను సందర్శించవచ్చు.

## పౌర సరఫరాల శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షమావేశం

**టీ మీడియా, సెప్టెంబర్ 12, వనపర్తి బ్యూరో :**



ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు మిల్లర్లు ఇవ్వాల్సిన ధాన్యం రోజుకు 40 ఏ.సి. కె లు ఇచ్చే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టర్ ఛాంబర్ లో పౌర సరఫరాల శాఖ అధికారులతో బియ్యం అప్పగింత పై సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు ఏ రైస్ మిల్లు ఎంత ధాన్యం అప్పగించింది ఇంకా ఇవ్వాల్సిన ధాన్యం ఎంత అనే దానిపై మిల్లువారిగా సమీక్ష నిర్వహించారు. ఇప్పటికీ జిల్లా నుండి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, సివిల్ సప్లై శాఖకు ఇవ్వాల్సిన ధాన్యం చాలా పెండింగ్ ఉందని అందువల్ల వచ్చే 20 రోజులు రోజుకు 40 ఏ.సి.కే ల చొప్పున బియ్యం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డి.టి. లను ఆదేశించారు. ఇందులో ఉప్పుడు బియ్యం రోజుకు 15 ఏ.సి. కె లు ఇచ్చేవిధంగా సివిల్ సప్లై అధికారి, డి.యం సివిల్ సప్లై బాధ్యతలు తీసుకోవాలని, మిగిలిన 25 ఏ.సి.కే ల మూడి బియ్యం బాధ్యతలను ముగ్గురు డి.టి లకు అప్పగించారు. బియ్యం బాగా ఇచ్చే మిల్లులకు ప్రోత్సాహకం ఇవ్వడం జరుగుతుందని, ఇవ్వని రైస్ మిల్లులు బ్లాక్ లిస్టులో ఉంచడం జరుగుతుందన్నారు. సెలవుతో సంబంధం లేకుండా ప్రతి రోజూ 40 ఏ.సి. కె ల ధాన్యం ఎఫ్.సి.ఐ కి వెళ్ళేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం. షేక్ ఇర్ఫాన్, డి.టి.లు, తహసిల్దార్ మదన్ మోహన్ పాల్గొన్నారు.

## డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి పరామర్శ

**టీ మీడీయా, సెస్టెంబర్ 12, వనపర్తి బ్యూరో :**



హైదరాబాదులో హస్తినాపురం పైనరీ హాస్పిటల్ చికిత్స పొందుతున్న పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని అక్కడికి చేరుకొని ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి గారు పెంటన్న యాదవ్ ను పరామర్శించడం జరిగింది .ఈ కార్యక్రమంలో భాస్కర్, ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క రైతు పంటను మోదు చేసుకోవాలి

**టీ మీడియా, సెప్టెంబర్ 12, మహానంది:**



ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని నంద్యాల జిల్లా ఉద్యాన అధికారి నాగరాజు తెలిపారు. గురువారం మహానంది మండలంలోని బుక్కాపురం, తిమ్మాపురం,పుట్టుపల్లె గ్రామాల్లోని అరటి పోలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంట నమోదు ప్రతి ఒక్క రైతు, బాధ్యతగా గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులతో, నమోదు చేసుకోవాలన్నారు. అరటి పంటను వాతావరణ ఆధారిత భీమా పంటగా నంద్యాల జిల్లాలో మండల యూనిట్ పంటగా ఉందని తెలియజేశారు.పంట నమోదు చేసుకున్న రైతులకు,క్రాప్ లోన్స్, పంట నష్టం, పంట బీమా, మార్కెటింగ్ ప్రాధాన్య రాయితీలు లభిస్తాయన్నారు.ఆయన వెంట వెంట ఉద్యాన అధికారి శ్రీధర్, ఉద్యాన వ్యవసాయ సహాయకులు మౌనిక, వసుందర, రాజేశ్వరి, రైతులు పాల్గొన్నారు.

## రైతులందరికీ రుణమాఫీ చేయాలి


**టీ మీడియా,సెప్టెంబర్ 12, గోదావరిఖని ప్రతినిధి:**



ఎన్నికలకు ముందు రూ రెండు లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక రైతులను మోసం చేశారని అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా తెలంగాణ రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ చేయాలని మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటిచందర్ ఒక ప్రకటనలో గురువారం డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికీ రెండు లక్షల రుణమాఫీ అమలు చేయాలని శనివారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి, హాజరుకానున్నారని మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ తెలిపారు.

## సహస్ర దీపాలంకరణ

**టీ మీడియా, సెప్టెంబర్ 12, గోదావరిఖని ప్రతినిధి :**



గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా త్రిశూల్ యూత్ లాల్ బహదూర్ నగర్ ఏరియా ఆధ్వర్యంలో గణపతి మండపంలో సహస్త్ర దీపాలంకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓంకారం, స్వస్తిక్లలో దీపాలంకరణ చేసి భగవంతునికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో భక్తి వాసులు, మహిళలు వసంత, నందిని, స్రవంతి, శ్రీజ, సునీత, విజయ, వజ్రమ్మ, కమలాదేవి,లక్ష్మి, శారద, రోజా రాణి, రమాదేవి, రెడ్డి లక్ష్మి, మహిళామణులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఐటి శాఖ మంత్రిని కలిసిన జీఎం

**టీ మీడియా,సెప్టెంబర్12, గోదావరిఖని ప్రతినిధి:**



ఆర్. జి-1 జి ఎం డి. లలిత్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు.

## విగ్రహ దాతకు ధన్యవాదాలు తెలిపిన జై గణేష్ నగర్ నిర్వాహకులు

**టీ మీడియా, సెప్టెంబర్ 12, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా అమరచింత మండలంలోని బీసీ కాలనీకి చెందిన జై గణేష్ నగర్ కు చెందిన వినాయకుడి విగ్రహాన్ని ప్రముఖ చేనేత వ్యాపారస్తులు, సామజిక సేవకులు,సినీ నిర్మాత మహంకాళి శ్రీనివాసులు జై గణేష్ నగర్ నిర్వాహకులకు వినాయకుడి విగ్రహాన్ని ఇప్పించారు. ఇట్టి విగ్రహం దగ్గర గణేష్ నవరాత్రి ఉత్సవాల సంబరాలు ఘనంగా నిర్వహించుకుంటునామని నిర్వాహకులు తెలిపారు. జై గణేష్ నగర్ వినాయకుడి మండపం దగ్గర నిత్యం బొడ్డెమ్మ కార్యక్రమం, కోలాటం మొదలగు కార్యక్రమాలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పిల్లలు,పెద్దలు,యువత ఆనందమయంగా జరుపుకుంటున్నామని తెలియజేస్తూ,జై గణేష్ నగర్ వినాయకుడికి కాంగ్రెస్ నాయకులు కేశం నాగరాజు గౌడ్ కూడా మాకు సహకారాన్ని అందించారు. అన్నదాతగా ఉప్పరి తిరుపతి మూడు రోజుల సందర్భంగా అన్నదాతలుగా అన్నదానం నిర్వహించి దాదాపుగా రెండు వేయిల మంది భక్తులకు అన్నదానం చేశారు. దాతల సహకారంతో జై గణేష్ నగర్ వినాయకుడి దగ్గర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలియచేశారు. ఈ సందర్భంగా జై గణేష్ నగర్ కాలనీ విగ్రహానికి సహకరించిన ప్రముఖ చేనేత వ్యాపారస్తులు మహంకాళి శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు కేశం నాగరాజు గౌడ్,ఉప్పరి తిరుపతి కి నిర్వాహకులు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఇంటిగ్రేటెడ్ భవన సముదాయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

**టీ మీడియా, సెప్టెంబర్ 12, వనపర్తి బ్యూరో :**



వనపర్తి పాత మార్కెట్ యార్డులో నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ భవన సముదాయాన్ని గురువారం వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి సందర్శించి పరిశీలించారు.కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఈ భవన సముదాయం నిరుపయోగంగా ఉందని ఉపయోగంలోకి తీసుకురావాలని మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ను ఆయన ఆదేశించారు. విద్యాలయాలకు సంబంధించి సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో కొనసాగుతూ లక్షల రూపాయల అద్దె చెల్లిస్తున్నామని అలాంటి అవకాశాన్ని కూడా మార్కెట్ యార్డ్ సద్వినియోగ పర్చుకొవాలని సూచించారు.వీలైనంత త్వరగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను టౌన్ హాల్ను వినియోగంలోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, కౌన్సిలర్లు నక్క రాములు, శరవంద, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లతీఫ్, నాయకులు సత్యశీల రెడ్డి శ్రీహరి రాజు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ ఏచూరి మృతి పట్ల సంతాపం ప్రకటించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, సెస్టెంబర్ 12,వనపర్తి బ్యూరో :**



కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం తీరనిలోటు, ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ రెడ్ సెల్యూట్ చేస్తున్నాను.కమ్యూనిస్ట్ పార్టీల్లో ఆధునిక భావాలు, విధానాలు గల గొప్ప నాయకున్ని పార్టీ కోల్పోయింది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలి.ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని కోరుతున్నాను.సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి.మృతికి ఒక ప్రకటనలో సంతాపం తెలిపిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.

## విద్యతో పాటు దేహదారుడ్యం ముఖ్యం

- బుద్ధారం పాఠశాలను సందర్శించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**టీ మీడియా, సెస్టెంబర్ 12,వనపర్తి బ్యూరో :**




విద్యార్థులకు విద్యతో పాటు దేహదారుడ్యం ఎంతో ముఖ్యమని దేశదారుడ్యం క్రీడలతో సాధ్యమవుతుందని, విద్యార్థులు క్రీడలపై దృష్టిని సారించాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి సూచించారు. గోపాల్పేట మండలం బుద్ధారం గ్రామ ఉన్నత పాఠశాలను ఆయన గురువారం సందర్శించి పరిశీలించారు. పాఠశాలలో అన్ని గదులు శిథిలావస్థలో ఉన్నాయని వాటిని వెంటనే తొలగించి నూతన తరగతి గదుల నిర్మాణాలకు కావలసిన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. అందుకు సానుకూలంగా స్పందించిన కలెక్టర్ శిథిలావస్థలో ఉన్న గదులను తొలగించేందుకు వెంటనే చర్యలు చేపడతామని తెలిపీ నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా ప్రగతిని తెలుసుకున్నారు. విద్యార్థులు ఈ దశ నుంచే క్రమశిక్షణ అలవర్చుకుంటే భవిష్యత్తు మార్గాలు సుగమనం అవుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు పెద్దలు అచ్యుత రామారావు, సత్యశీల రెడ్డి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ క్యాంపును వినియోగించుకోవాలి


**టీ మీడియా, సెప్టెంబర్ 12ధర్మపురి :**



ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపు ను ప్రజలు వినియోగించుకోవాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు. ధర్మపురి పట్టణంలోని స్థానిక బ్రాహ్మణ సంఘంలో ప్రభుత్వం తరపున నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ తో కలిసి క్యాంపును ప్రారంభించారు. అనంతరం క్యాంపుకు వచ్చిన గ్రామస్తులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులు,మండల నాయకులతో కలిసి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపును ప్రతి ఒక్కరూ తప్పక వినియోగించుకోవాలని సూచించారు. అకాల వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయని, గత సంవత్సరంతో పోలిస్తే డెంగ్యూ కేసులు ఎక్కువగా నమోదు కావడం జరిగుతుందని ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురి కావాల్సిన అవసరం లేదన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఇప్పుడు క్యాంపులు, టెస్టులను మూడు వంతులు పెంచడం జరిగిందని, ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ ప్రజలు కూడా స్వచ్ఛందంగా జాగ్రత్తలు పాటించాలని, మున్సిపల్ అధికారులు సానిటైజియేషన్ పనులపైన ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజల ఆరోగ్యం విషయంలో ఎక్కడ రాజీ పడే అవకాశం లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన కృష్ణవేణి వికాస్ విద్యార్థులు

**టీ మీడియా, సెప్టెంబర్ 12, గోదావరిఖని ప్రతినిధి:**




గోదావరిఖని మార్కండేయ కాలనీలోని కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ నాగండ్ల జమున రవికుమార్ లు తెలిపారు. ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు రేపాల వంశీకృష్ణ, బుర్ర సిద్దు,మంద కౌశిక్ లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన ముగ్గురు విద్యార్థులు ఈనెల 21 నుంచి 23వ తేదీ వరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో పాల్గొని సత్తా చాటనున్నారు. ఈ సందర్భంగా విజేతలను కళాశాల ప్రిన్సిపాల్ వెంకన్న, తిరుపతిరెడ్డి, ప్రశాంత్ లు శాలువా కప్పి సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.

## దసరా నవరాత్రి ఉత్సవాలకు పట్టు వస్త్రాలు వితరణ

**టీ మీడియా, సెప్టెంబర్ 12, మహానంది:**



మహానంది పుణ్యక్షేత్రంలో కొలువైన శ్రీ కామేశ్వరీ దేవి అమ్మవారి దసరా నవరాత్రి ఉత్సవాలకు భక్తులు పట్టువస్త్రాలను సమర్పించినారు. గురువారం హైదరాబాద్,కు చెందిన వారణాసి రామ్మోహన్ రావు,విజయలక్ష్మి దంపతులు,2024 శ్రీ కామేశ్వరీ దేవి అమ్మవారి దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా, 10 రోజుల పాటు అమ్మవారి మూలమూర్తులకు అలంకరణకు, పది పట్టుచీరలను (పట్టు వస్త్రాలను) ఆలయ ఏ ఈ ఓ మధుకు భక్తితో అందజేశారు.వీరు 20 సంవత్సరాలకు పైబడి, ఈ ఆనవాయితీని కొనసాగిస్తూ ఉండడం విశేషం.దాతలను దేవస్థానం అధికారులు అభినందించి, స్వామివారి శేష వస్త్రంతో సత్కరించగా,వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## కేడీసీసీ బ్యాంకుకు 50 వసంతోత్సవాలు

**టీ మీడియా, సెప్టెంబర్ 12, గోదావరిఖని ప్రతినిధి :**



కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ కరీంనగర్ 50 వసంతోత్సవాల వేడుకల్లో భాగంగా కేడీసీసీ బ్యాంక్ గోదావరిఖని శాఖ సుద్దాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేడీసీసీ బ్యాంక్ ప్రధాన శాఖ ఏజీఎం ఇంతియాజ్ అలీ బేగ్ హాజరై 50 వసంతోత్సవాల కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు విజయవంతంగా ముందుకు వెళుతున్నందుకు ఖాతాదారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని పేర్కొన్నారు. గత ఏడు సంవత్సరాల నుంచి కేడీసీసీ బ్యాంక్ జాతీయ స్థాయిలో సాధించిన విజయాలు నిదర్శనం అని అన్నారు.దీనికి కారణం ఖాతాదారులే అని పేర్కొన్నారు. డిపాజిట్ చేసిన ఖాతాదారులకు, ఫిక్స్ డిపాజిట్ బాండ్లు, వ్యాపార అభివృద్ధి, గృహ నిర్మాణం ఖాతాదారులకు లోన్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఎం.శ్రీనివాస్, బ్యాంకు సిబ్బంది లాస్య,సుజాత, స్టాఫ్ అసిస్టెంట్లు శ్రీనివాస్, రవళి, సురేష్, రమాదేవి, శివ, ఎఫ్ఎల్ సి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తుతో రోడ్డున పడుతున్న కుటుంబాలు

• కాడెపాగు అశోక్

**టీ మీడియా, సెప్టెంబర్ ,12, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలో మండలాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు మద్యం షాపులు. పెరిగిపోవడంతో సులభంగా మద్యం విక్రయాలు అందుబాటులో ఉండడంతో. మద్యం మత్తులో యువత చిత్తైపోతున్నారు. కుటుంబాలు రోడ్డును పడుతున్నాయి. ప్రభుత్వం తీరు మార్చుకొని భవిష్యత్తు తరానికి భరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఒక రాష్ట్ర ఒక దేశ భవిష్యత్తు బాగుండాలంటే. ఆ దేశంలో ఆ రాష్ట్రంలో యువత జనాభా ఎక్కువగా ఉండడంతో పాటు వారు ఆరోగ్యంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. యువత మద్యం మత్తులో చిత్తవుతున్నారు. మద్యంతోపాటు గంజాయి. డ్రగ్స్ సేవించడం వంటి ఇతర ఊబిలో చిక్కుకుని జీవితాలు నాశనమైపోతున్న . 15 -25 ఏళ్ల మధ్య వయసు ఉన్న యువతపై చెడు మద్యం ధూమపానం డ్రగ్స్ తదితర వ్యసనాల కు బానిసలుగా మారి యువత కుటుంబం రోడ్డున పడుతున్నాయి 15 నుంచి 25 సంవత్సరాల యువతకు ఎక్కువగా మత్తు పనియాలు బానిస కావటంతో నేడు అది అతిపెద్ద సమస్యగా పరిణమించాయి. మద్యం మత్తులో మద్యానికి బానిసలుగా మారటం ఉత్సాహంతో ఉరకలెత్తాల్సిన యువత, జవసత్వాలు సన్నగిల్లి యవ్వనంలోనే శారీరకంగా, మానసికంగా నిర్వీర్యమైపోతున్నారు. చదువుకోవలసిన వయస్సులో చెడు వ్యసనాల బారిన పడుతూ యుక్తవయసులోనే అనారోగ్యానికి గురి గురవుతూ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి చిన్న వయసులోనే భార్య పిల్లలకు దూరమవుతున్నారు.

ఈ విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు లేకపోవడంతో యువత మద్యానికి బానిసై చెడు అలవాట్లతో విచ్చలవిడి జీవితాలను అనుభవిస్తున్నారు. యువత భవిష్యత్తు చేయిదాటే ప్రమా దం ఉంది. గంజాయి డ్రగ్ మాఫియాపై ప్రభుత్వాలు, పోలీస్‌శాఖ ఉక్కుపాదం మోపుతున్నప్పటికీ,విద్యార్థుల జీవితాలను మత్తులో ముంచేస్తోంది.



## రోడ్డును పడుతున్న కుటుంబాలు

వాహనాలపై మద్యం సేవించి అతివేగంతో వాహనాలు నడుపుతూ ఎక్కువగా యువత రోడ్ ప్రమాదంలో చనిపోతున్నారు. దీని అంతటికి కారణం.. రాష్ట్రంలో జిల్లాల్లో ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా మద్యం అందుబాటులో ఉండడంతో తల్లిదండ్రుల క్రమశిక్షణ భయం లేకపోవడంతో యుక్తవయసులోనే మద్యానికి బానిస అవుతున్న యువత. చదువులు బుర్రకు ఎక్కక, చెడు స్నేహాలు,వంటి అనేక కారణాల వల్ల వీరు వ్యసనాలకు అలవాటు పడి తమ విలువైన కాలాన్ని, ఆరోగ్యాన్ని, జీవితాన్ని కోల్పోతున్నారు అయితే వీరు ప్రారంభంలో సరదాగా డ్రగ్స్ తీసుకొంటారు. లేదా ఎవరైనా వీరికి అలవాటు చేస్తారు.ఇలా ఈ విధంగా యువత మత్తులో చిత్తుగామారుతున్నారు. తల్లితండ్రులు నిరక్షరాశులుగా ఉండటమే దీనికి కారణమా, పిల్లల పట్ల సమయ పాలనా లేక వారిని పాటించుకోక పోవడం వల్ల యువత వ్యసనాలకు బానిసలు అవుతున్నారా..? చుదువు కొని ఉన్నత శిఖరాలకు చేరాల్సిన యువత ఎందుకు మత్తుకు బానిసలవుతున్నారు. ప్రభుత్వం మద్యాహ్ని నియంత్రించి పేద కుటుంబాలలో ఆనందం నింపాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఎన్ని ప్రభుత్వాలు మారినా మద్యం అమ్మకాలు పెరిగిపోవడంతో యుక్తవయసులోనే యువత మద్యం ధూమపానకు డ్రగ్స్ కు ఇతర చెడు అలవాట్లకు బానిసవుతున్నారని మేధావులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వాలు భవిష్యత్తు తరానికి ప్రశ్నార్థకంగా మారాయని భవిష్యత్తులో మద్యాన్ని నియంతించకపోతే యువతని భవిష్యత్తు కోల్పోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రతి ప్రభుత్వ పాఠశాలలో యువత యువకులకు తల్లిదండ్రులకు మద్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్రవ్యాప్తంగా మద్యాన్ని నియంత్రిస్తే తప్ప భవిష్యత్తు ఉండబోదని మేధావులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వాలు తీరు మార్చుకొని మద్యాన్ని జోక్స్ ధూమపానయాన్ని అదుపు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అంటున్నారు.

## రైతులకు వరిపై శిక్షణ

**టీ మీడియ, సెప్టెంబర్ 12, మహానంది:**



మహానంది మండలం నందిపల్లె గ్రామంలో నంద్యాల ఏడిఏ సరళమ్మ , ఏవో చంద్రశేఖర్ రెడ్డి పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులకు వరి పంటపై శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త బాలు నాయక్ హాజరై మాట్లాడాతూ.. రైతులకు వరి పంటలో నత్రజని ,భాస్వరము ,పొటాష్ యొక్క పాత్ర గురించి, పోషకాలను పంట వివిధ దశలలో ఏ విధంగా వాడాలి, అనే అంశాల గురించి రైతులతో చర్చించారు. వరి పంటలో జింకు లోపం రాకుండా చూసుకోవాలన్నారు. ఎకరాకు 20 కిలోల ముడి జింకు ఆఖరి దమ్ములో వేసుకోవాలని తెలిపారు. ముడి జింకును బాస్వరం ఎరువులతో కలిపి వాడరాదన్నారు. వరి పంటలో జీవన ఎరువులు వాటి ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించారు. ఏ డి ఏ సరళమ్మ మాట్లాడుతూ.. వరి పంటలో నీటి యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ మరియు సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు విశదీకరించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి బి .నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం వరి పంటలో వచ్చే తెగుళ్లు,పురుగుల నివారణ గురించి రైతులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాసరెడ్డి , గ్రామ వ్యవసాయ అధికారులు లక్ష్మీకాంత్, మధు నాగ శేఖర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## సీతారాం ఆలోచనలే ప్రత్యేకం.. చంద్రబాబు

**టీ మీడియా, సెప్టెంబర్ 12,అమరావతి:**



సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఏచూరి భారతదేశ రాజకీయాల్లో అత్యంత గౌరవనీయమైన వ్యక్తుల్లో ఒకరని తెలిపారు. కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు ఏచూరి ఎదిగారని గుర్తుచేసుకున్నారు. ఆయన ఆలోచనలు సీపీఎం పార్టీకి ఎంతో గుర్తింపు తెచ్చిపెట్టాయన్నారు. ఏచూరి కుటుంబ సభ్యులు, సహచరులు, అనుచరులకు సీఎం చంద్రబాబు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నానని సీఎం చంద్రబాబు తెలిపారు. కాగా, ఏచూరి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ, సానుభూతి తెలిపేందుకు చంద్రబాబు నేటి రాత్రికి ఢిల్లీ వెళ్లనున్నారు.

మొదటి పేజీ తరువాయి....

## ఎమ్మెల్యే హరీశ్ రావు అరెస్ట్

మరోవైపు.. తన ఇంటిపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలంటూ కౌశిక్ రెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ ఆఫీసు వద్ద కౌశిక్ రెడ్డి, పోలీసులకు మధ్య వాదన జరిగింది.సైబరాబాద్ సీపీ ఆఫీస్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. కొండాపూర్‌లోని పాడి కౌశిక్ రెడ్డి ఇంటి వద్ద చోటు చేసుకున్న ఘటనపై ఫిర్యాదు చేసేందుకు హరీష్ రావుతో కలిసి కౌశిక్ రెడ్డి.. సీపీ ఆఫీస్‌కు వెళ్లారు. అదే సమయంలో బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా సీపీ ఆఫీసు వద్దకు భారీ సంఖ్యలో చేరుకున్నారు.ఈ క్రమంలో దాడులు చేసిన వారిని అరెస్ట్ చేయాలంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా పోలీసులు, కౌశిక్ రెడ్డి మధ్య వాదనలు జరిగాయి. పాడి కౌశిరెడ్డి.. పోలీసులతో దురుసుగా ప్రవర్తించారు. అడ్డుకోబోయిన పోలీసులపైకి వెలెత్తి చూపిస్తూ జాగ్రత్త అంటూ హెచ్చరించారు. వెంటనే కలుగజేసుకున్న హరీశ్ రావు.. పాడి కౌశిక్ రెడ్డికి సముదాయించి పక్కకు పంపించారు. అనంతరం ఆయన పోలీసులతో మాట్లాడారు. దీంతో సీపీ ఆఫీసు వద్ద కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. అనంతరం, సీపీ ఆఫీసు వద్ద హరీష్ రావు మాట్లాడుతూ.. ఎఫ్ఐఆర్ కాపీ ఇచ్చే వరకు ఇక్కడే ఉంటాం. అరికెపూడి గాంధీ అనుచరులపై హత్యాయత్నం కేసు పెట్టాలి. దాడులు చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి. అరెస్ట్ చేయకుంటే కోర్టుకు వెళ్తాం. ఈ ఘటనపై డీజీపీ ఉన్నత స్థాయి విచారణ జరపాలి. ఢిల్లీలో రాహుల్ గాంధీ ఇంటి వద్ద ధర్నా చేస్తాం. నార్సింగి పీఎస్‌లో గూండాలకు బిర్యానీలు పెడుతున్నారు. సీఎం డైరెక్షన్‌లోనే పోలీసులు పనిచేస్తున్నారు. మరోవైపు.. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు సీపీ ఆఫీసు వద్ద ఆందోళనలు చేస్తున్నారు. ఈ నేపథ్యం లోనే హరీశ్ తో ఇతర బి ఆర్ ఎస్ నేతలను పోలీస్ లు అరెస్టు చేసారు.

## ప్రభుత్వ ధనం దుర్వినియోగం

• బిజెపి మండల అధ్యక్షులు సురవరం

**టీ మీడియా సెప్టెంబర్ 11 పెద్ద దోర్నాల**



పెద్ద దోర్నాల మండలం లోని, పెద్ద బొమ్మలాపురం గ్రామంలో ప్రభుత్వ ధనాన్ని దారి మరలించారని పెద్దదోర్నాల మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సురవరం గండి వీరారెడ్డి స్థానిక శివసదనలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అన్నారు, ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ. 2018 నుండి 24 వరకు ప్రధానమంత్రి 14వ 15వ ఆర్థిక సంఘం నిధులను పెద్ద బొమ్మలాపురం గ్రామ పంచాయతీలో నాయకులు అధికారులు. కుమ్మక్కై దోచుకు తిన్నారన్నారు, కోట్ల రూపాయల నిధులను దుర్వినియోగం చేశారని మీడియా సమావేశంలో ఆయన ఆరోపించారు., తన దగ్గర తగిన ఆధారాలు ఉన్నాయని పత్రికా ముఖంగా తెలియజేశారు, పెద్ద బొమ్మలాపురం గ్రామంలో ఎన్ని బిల్డింగులు నిర్మించారు, ఎన్ని బోర్లు వేశారు, ఏ ఇంటింటి దగ్గర పైపులైన్లు కొళాయిలు బిగించారు, పంచాయతీ సెక్రెటరీ కానీ, ఎంపీడీవో గాని నిజం నిగ్గు తేల్చాలన్నారు, ఎంత ఖర్చు పెట్టి పెద్ద బొమ్మల పురం గ్రామం లో అభివృద్ధి పనులు చేశారో ప్రజలకు తెలియజేయాలన్నారు, మాజీ జెడ్పిటిసి అమ్మిరెడ్డి రామిరెడ్డి ఓ ఎస్సీ వర్గానికి చెందిన దళితులకు సర్పంచ్ గా అవకాశం వస్తే తనకున్న ఆర్థికధనదాహంతో కోర్టుకు వెళ్లి ఎస్సీల కు వచ్చినసర్పంచి రిజర్వేషన్లు రద్దు చేయించిన ఘనత మాజీ జెడ్పిటిసి అమ్మిరెడ్డి రామిరెడ్డికి దక్కుతుందన్నారు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఇదేనా అంటూ ప్రశ్నించారు, తన సొంత వదినకు ఒంటరి మహిళ పెన్షన్ ఇప్పిస్తున్నారు, పేదలకు అందాల్సిన రాయితీలనుసంపన్నులకు కట్టబెడుతున్నారు, మాజీ మంత్రి అండదండలతో అక్రమాలకు తెర తీసి కోట్లు కూడా పెట్టుకున్నారన్నారు , సామాన్యుడు ఆర్థికంగా రాజకీయంగా ఎదగటం ఇష్టంలేని మాజీ జెడ్పిటిసి అమ్మిరెడ్డి రామిరెడ్డి మొదటినుండి వివక్ష చూపుతూ తన స్వార్థం కోసం స్వార్ధ రాజకీయాలు చేశారన్నారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సూరవరం గండి వీరారెడ్డి, భాష, అంబటి అల్లురి రెడ్డి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జీఎం కార్యాలయంలో ప్రత్యేక పూజలు

**టీ మీడియా,సెప్టెంబర్ 12, గోదావరిఖని ప్రతినిధి:**



గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆర్. జీ-1 జీఎం కార్యాలయం ఆవరణలో నెలకొన్న వినాయక మండపం వద్ద అధికారులు, క్లారికల్ స్టాఫ్, జీఎం కార్యాలయం సిబ్బంది 108 రకాల నైవేద్యాలను స్వామివారికి సమర్పించి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిఎం కార్యాలయంలోని అధికారులు, ఆఫీస్ స్టాఫ్ కలిసికట్టుగా 108 రకాల ప్రసాదాలను ఎంతో భక్తిశ్రద్ధలతో చేసి వినాయకునికి సమర్పించిన ప్రతి ఒక్కరిని స్వామివారి కృపాకటాక్షాలు వారియందు ఉండాలని స్వామివారిని వారు ప్రత్యేకంగా పూజించారు. ఈ కార్యక్రమంలో జిఎం సేఫ్టీ కే. హెచ్.ఎన్ గుప్తా,పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, ఫైనాన్స్ అధికారి ధనలక్ష్మి బాయ్, పర్చేస్ అధికారి శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, వీరారెడ్డి, హనుమంతరావు, దేవా చారి, సత్యనారాయణ, రాజశేఖర్, మురళి, ఉమేష్, జి ఎం కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## అడవి పంది దాడిలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**టి మీడియా,సెప్టెంబర్ 12, పెద్దదోర్నాల :**





దోర్నాల మండలం లోని, కొత్తూరు గ్రామానికి చెందిన ఏరువా జయరాం రెడ్డి. పశు గ్రాసం సేకరించినందుకు పొలంలో గడ్డి కోస్తుండగా పొదల్లో ఉన్న అడవి పంది అతనిపై దాడి చేసింది. పిల్లలతో కూడిన అడవి పంది దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది, గాయపడిన ఏరువా జయరామిరెడ్డిని పెద్ద దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు . ప్రభుత్వ వైద్యులు, మెర్సీ ప్రియాంక, పెద్ద దోర్నాల వైద్యశాలలో ప్రథమ చికిత్స అందించారు, ఫారెస్ట్ రేంజర్ వై . విశ్వేశ్వరరావు తెలుసుకొనిదాడిలో గాయపడిన వ్యక్తి వద్దకు వచ్చి. విషయం తెలుసుకున్నారు. దాడిలో గాయపడ్డ వ్యక్తితో మాట్లాడుతూ. ప్రభుత్వం తరఫున అందవలసిన ఆర్థిక సాయం వెంటనే అందిస్తామని. నీకు మా డిపార్ట్మెంట్ ద్వారా ఏమి కావాలన్నా చేసి పెడతామని. ఇటువంటి సంఘటన జరగకుండా తగు చర్యలు తీసుకుంటామని రేంజర్. వై. విశ్వేశ్వరరావు తెలిపారు.డాక్టర్ల సలహా మేరకు అందించాల్సిన వ్యాక్సిన్ పెద్ద దోర్నాల వైద్యశాలలో అందుబాటులో లేకపోవడంతో అడవి పంది దాడిలో తీవ్ర గాయాలు అయిన జయరామిరెడ్డిని మెరుగైన చికిత్స కోసం మార్కాపురం ఏరియా వైద్యశాలకు తరలించారు,

## సీతారాం ఏచూరి మృతి పార్టీకి తీరని లోటు

**టీ మీడియా, సెప్టెంబర్ 12, మహానంది:**



సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పార్టీకి తీరని లోటు అని మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు కోటకొండ భాష తెలిపారు.గురువారం ఆయన మాట్లాడుతూ... ఆయన చేసిన పోరాటాలు, స్ఫూర్తిదాయకమని తెలిపారు.ప్రజా ఉద్యమాలకే తన జీవితాన్ని అంకితం చేసిన మహొన్నత వ్యక్తి, సీతారాం ఏచూరి అని కొనియాడారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు.

## జిల్లా స్థాయి అథ్లెటిక్స్ జట్ల ఎంపిక ప్రక్రియను ప్రారంభించిన జిల్లా అథ్లెటిక్స్ సంఘం జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీధర్

**టీ మీడియా , సెప్టెంబర్ 12, వనపర్తి బ్యూరో :**



ఈనెల 19, 20వ తేదీలలో హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర స్థాయి సౌజన్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొనబోయే వనపర్తి జిల్లా జట్టు ఎంపికలను జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు వారికి శ్రీధర్, జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ఒక్క ఎంపికకు జిల్లా నలుమూలల నుండి 200 మంది అథ్లెటిక్స్ పాల్గొన్నారు. ఇయర్స్, అండర్ 16 ఇయర్స్, అండ్ 18 ఇయర్స్, అండర్ 20 ఇయర్స్, బాయ్స్ గర్ల్స్ విభాగాలలో ఈ యొక్క సెలక్షన్స్ నిర్వహించడం జరిగింది. ఈ ఎంపికలు 100 మీటర్లు 200 మీటర్లు 400 మీటర్లు 600 మీటర్లు 800 మీటర్లు 1500 మీటర్లు 1000 మీటర్లు 3000 మీటర్లు లాంగ్ జంప్ హై జంప్ షాట్ పుట్ డిస్కస్త్రో జావలింత్రో షాట్ పుట్ బాక్ త్రో లాంటి ఈవెంట్స్ లో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సెలక్షన్స్ నందు అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా నైపుణ్యంతో పాటు దేహదారుడ్యాన్ని పాటిస్తూ పోషక విలువలు ఉన్నటువంటి ఆహారాన్ని క్రమ పద్ధతిలో తీసుకుంటూ తమ యొక్క శరీర పటుత్వాన్ని క్రమం తప్పకుండా పాటించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాలలో అనేకమంది ప్రతిభావంతులు ఉన్నప్పటికీ పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోకపోవడంతో ఫిట్నెస్ను కోల్పోయి క్రీడలను మధ్యలో నే వదిలేయాల్సినటువంటి పరిస్థితి వస్తుందని కాబట్టి ఫిట్నెస్ చాలా ముఖ్యమని తప్పనిసరిగా పోషక విలువైనట్లు ఆహారాన్ని తీసుకొని ఫిట్నెస్ను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.ఈ యొక్క సెలక్షన్స్ నందు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నందమూరి శ్రీకాంత్, పీఈటీలు స్వామి, యువరాజ్, ఆంజనేయులు, దామోదర్ మహేష్, సింధు, చిట్టెమ్మ, త్రివేణి, మంజుల, రాజప్ప, కిషోర్, కవిత, ప్రవీణ్, చంద్రకళ ,సుజాత, శ్రీనివాస్ రెడ్డి, విజయ్ కృష్ణ, నవీన్, భాస్కర్లు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా..

**టీ మీడియా,సెప్టెంబర్ 12, జిన్నారం:**



మండలం లోబొల్లారం మున్సిపల్ ప్రాంతంలోని జ్యోతి నగర్ కాలనీ వాసి ఒడిశా రాష్ట్రానికి చెందిన వ్యక్తి తుఫాన్ నాయక్ గుండె నొప్పి వచ్చి బుధవారం మధ్య రాత్రి చనిపోవడం జరిగింది. అతని వయసు 24 సంవత్సరాలు చనిపోయిన వ్యక్తి అన్నయ్య దీపక్ నాయక్ కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ని కలిసి మా తమ్ముడు గుండె నొప్పి వచ్చి చనిపోయాడు పొట్ట చేతిలో పట్టుకుని వచ్చి పని చేసుకునే వాళ్ళం సార్... మాకు ఏదైనా సాయం చేయమని కోరగా కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి తన మాటలు విన్న తర్వాత చలించి తన వంతుగా అంత్యక్రియల కోసం పదివేల రూపాయలు సహాయం చేయడం జరిగింది. తుఫాన్ నాయక్ కుటుంబ సభ్యులు నిజంగా ఓ దేవుడిగా మిమల్ని ఆదుకుంటున్నావు అని కృతజ్ఞతలు తెలిపారు. ఆనంద్ కృష్ణారెడ్డ ఒక మనిషిగా మరో మనిషి కష్టాలు ఉన్నప్పుడు ఆదుకోవడం నా భాధ్యతగా భావిస్తున్నాను అని ఈ సందర్భంగా వారితో అన్నారు.

## నవరాత్రి ఉత్సవాల్లో కుంకుమార్చన

**టీ మీడియా, సెప్టెంబర్ 12, రామకృష్ణాపూర్:**



క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయా మండపాల వద్ద భక్తులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆర్కెపి పట్టణంలోని స్థానిక తారక గణేష్ మండలి వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకుడు కిరణ్ మంత్రోచ్ఛరణలతో కుంకుమార్చన పూజ మహొత్సవం ఘనంగా నిర్వహించగా,మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథుడికి పూజలు చేశారు. అనంతరం గణనాథుడికి నైవేద్యాలు సమర్పించారు.ఆలయ కమిటీ సభ్యులు చిట్టంపల్లి శ్రీనివాస్, ఆవునూరు తిరుపతి,కుదిరె సతీష్, గుడికందుల నవీన్,ల్యాగల శ్రీనివాస్,తూడి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ మహసభ నేతల పరామర్శ

**టీ మీడియా సెప్టెంబర్ 12:ఎండపల్లి,**



మండలంలోని అంబారిపేట గ్రామానికి చెందిన అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎలుక రాజు యాదవ్ తండ్రి భీమయ్య అనారోగ్యంతో ఈనెల 7న మరణించగా, గురువారం అఖిల భారత యాదవ మహాసభ నాయకులు ఎలుక రాజు యాదవ్ ను,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం భీమయ్య చిత్రపాటనికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ సభ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పలుమారు మల్లేష్ యాదవ్, రాష్ట్ర నాయకులు బిసవేణి ముఖేష్ యాదవ్, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల నాగరాజు యాదవ్, నాయకులు కొలుముల పెద్ద గంగయ్య, సంగ రంజిత్ యాదవ్, జంగ మహేందర్ యాదవ్, కాల్వ రాజన్న యాదవ్, ఆవుల మహేష్, రాజేశం, జెల్ల సంపత్,కత్తెర్ల సదయ్య, పంబాల స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులను పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, సెప్టెంబర్ 12, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం. శాఖాపూర్ , గ్రామం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మర్యాద రవీందర్ రెడ్డి ఇటివల మోకాలు సర్జరీ రీప్లేస్మెంటు చేయించుకున్నాడని, ఆలాగే మాజీ వార్డు సభ్యులు జక్కుల నడిపి బాలస్వామి మృతి చెందిన విషయం తెలుసుకుని వారి కుటుంబ సభ్యులు జక్కుల గోవిందు, జక్కుల స్వామీ,జక్కుల అనందు పరామర్శించిన మాజీ వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తో పాటు పెబ్బేరు మండల బిఆర్ఎస్ నాయకులు వనం రాములు యాదవ్,పెద్దింటి వెంకటేష్,సూగురు వెంకటేష్,యాదగిరి,శాఖాపూర్ గ్రామం బిఆర్ఎస్ నాయకులు పరమేష్ నాయి,పి నాగిరెడ్డి,వి వెంకటన్న గౌడ్,జక్కుల రవి, నర్సింహ,గోపి,బి మహాదేవ్ నాయుడు, సంద ఎల్లయ్య,శంకర్ రెడ్డి, సందెపాగ సహదేవుడు,చిన్నపాగ రామకృష్ణ,రాకేష్,ఖలీల్,జాలివాల సాయలు, బాలకిష్టి, రవి,బుడుగు గణేష్,తిరుపతయ్య, మన్నెం,తదితరులు వున్నారు.


టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
GST IN - 36FDKPS 1308PZX
అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్
- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్
tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter
ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం
దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :
8919710365 కు కాల్ చేయండి

మార్కెటింగ్‌లో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్ పని చేయుటకు కావలెను
టీ మీడియా లోని ప్రింట్ /ఈ పేపర్ /పెళ్లి పందిరి /ఆన్లైన్ విభాగం /ఎలక్ట్రానిక్ విభాగం ల లో (టోటల్ తెలుగు మీడియా) మార్కెటింగ్ లో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్.. (30నుండి 40శాతం )కమిషన్ బేసిక్ పై పని చేయూటకు ఆసక్తి ఉన్నవారు 8500515365 కి పంపగలరు. అవసరం అయిన శిక్షణ ఇస్తాము. నెలకు కనీసం గా రు 20వేలు ఆదాయం పొందే అవకాశం ఉంటుంది.
తమ వివరాలు :
పేరు :........................................
ప్రస్తుత నివాసం :....................చదువు :....................
సెల్ నెంబర్ :........................................